


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 20-1-2026 పేజీలు : 8


- ఆలయాన్ని భక్తులకు అంకితం చేసిన సీఎం
- ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువుదీరిన సమ్మక్క - సారలమ్మ
- ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్పరూపం
- మేడారం మహా జాతర అట్టహాసంగా ప్రారంభమైంది

ఏటూర్ నాగారం జనవరి 19 ప్రజాజ్యోతి ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా అత్యద్భుతంగా పునర్నిర్మాణం చేసిన ఆలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి భక్తులకు అంకితం చేశారు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివారం రాత్రి మేడారంలో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలయ అభివృద్ధి పనుల

# అట్లహాసంగా ప్రారంభైన మేడారం
# మహాజాతర








## సీతక్క ఇలాకాలో ఆగని
# మద్యం సిండికేట్ దందా

- అదుపు చేయని అధికారులు గ్రామాలలో తప్పని లొల్లి
- ప్రభుత్వానికి అపకీర్తి తెస్తున్న బెల్ట్ దందా
- జనాల్లో పెరుగుతున్న అసంతృప్తి


8 లో..


వెంకటాపూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వ్యాప్తంగా మద్యం సిండికేట్ దందా జోరుగా నడుస్తోంది.పల్లెల్లో గల్లీకో బెల్ట్ షాప్ కనిపిస్తోంది. దీంతో రాత్రి పగలు తేడాలేకుండా ఏ సమయంలో నైనా మద్యం ఏరులై పారుతోంది.మద్యం..



## ప్రజల వినతులు వేగంగా
# పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద


6




# అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం

-సమ్మక్క సారలమ్మ చరిత్రను మరో 1000 ఏండ్లు ఉండేలా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిది మంత్రి సీతక్కది

-ములుగు నియోజకవర్గానికి 143 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరు చేసిన ఘనత సీతక్కది

-రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో సీతక్క పర్యవేక్షణ -మేడారం జంపన్న వాగులో నిత్యం నీటి జలాలు

-కొండాయి బ్రిడ్జి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా కొనసాగుతున్నాయి.

-ఆదివాసీల గుండెల్లో నిత్యం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి సీతక్క నిలిచిపోతారు

**ఏటూర్ నాగారం జనవరి 19 ప్రజా జ్యోతి :** మేడారం జాతర వంటి ప్రపంచ ప్రఖ్యాత ఆదివాసీ పండుగను మరింత ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు. మేడారం జాతర మరింత సౌకర్యవంతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై బిఆరచవతీతీచస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగారాజకీయప్రేరేపితమైనవనిస్పష్టమవుతుంది. బిఆరచవతీతీచస్ నాయకులు కావాలని తప్పుదారి పట్టిస్తూ విమర్శలు చేయడం దురదృష్టకరం. ముఖ్యంగా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పై ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితమని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా రోడ్లు, వసతి సదుపాయాలు, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి కీలక అంశాలపై మంత్రి సీతక్క వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తూ, రాత్రి వేళల్లో సైతం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పనులను పరిశీలించడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. ప్రత్యేకంగా కొండాయి బ్రిడ్జి నిర్మాణం, జాతర ప్రాంతానికి వెళ్లే ప్రధాన మార్గాల అభివృద్ధి వంటి పనులు అత్యంత నాణ్యతతో, వేగంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ వాటిని 'దుబ్బ రోడ్లు' అంటూ దుష్ప్రచారం చేయడం బిఆరచవతీతీచస్ నాయకుల రాజకీయ ద్వేషాన్ని మాత్రమే బయటపెడుతోంది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే అద్భుతంగా సాగుతున్నాయి. వాటిని ప్రత్యక్షంగా చూసిన స్థానికులు, భక్తులు సంతృప్తి వ్యక్తం



చేస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతోంది. అభివృద్ధిని అడ్డుకునేలా, ప్రజలను తప్పుదారి పట్టించేలా చేసే ఈ తరహా విమర్శలను ప్రజలు ఇకపై సహించరని స్పష్టమవుతోంది. మంత్రి సీతక్క నిజాయితీ, కష్టపడి చేసే పనితనం మేడారం జాతర అభివృద్ధిలో స్పష్టంగా కనిపిస్తోందని, అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆరచవతీతీచస్ నాయకులు విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఘాటుగా స్పందిస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుసం మహేష్. మల్యాల వెంకటేశ్వర్లు. బల్లికొండ వీరన్న. రాన్ రంగారావు. బాట్య రవి. బుల్లి కొండ భారతి. కళ్యాణ్. పూల్ సింగ్. ఎలేందర్. కుసుమ వేణు. చంద రవి. పేయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్

**అనాథలైన చిన్నారులకు అండగా నిలబడ్డ పోలీస్ అధికారి**

**సొంత ఖర్చులతో ఇల్లు నిర్మిస్తానని భూమి పూజ**

**నెక్కొండ, జనవరి 19(ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులకు నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి ఏలియా, మమత దంపతులు ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వీరి మరణంతో కుమార్తెలు జెస్సీ, వర్షిత అనాథలుగా మారారు. ఆ సమయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించిన



విషయం విధితమే. తల్లిదండ్రులు లేక, ఉండటానికి ఇల్లు కూడా లేక వృద్ధులైన నానమ్మ, తాత వద్ద ఉంటున్న చిన్నారుల దీన స్థితిపై పత్రికల్లో వచ్చిన వార్తలకు ఎస్సై మహేందర్ స్పందించారు. పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది, వారికి ఆసరాగా నిలవాలని నిర్ణయించుకున్నారు. చిన్నారులకు శాశ్వత నివాసం కల్పించాలనే సంకల్పంతో తన సొంత డబ్బులతో రెండు గదుల ఇంటిని నిర్మించి ఇస్తానని మహేందర్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎస్సీ కాలనీలో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాస్తులు మరియు చిన్నారుల కుటుంబ సభ్యులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన పోలీస్ అధికారిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# మన ప్రగతి రిపోర్టర్ గోరంట్ల రాజు పుట్టిన రోజు వేడుకలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మన ప్రగతి మండల రిపోర్టర్ గోరశీట్ల రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ మాట్లాడుతూ జర్నలిజం లో నిజాయితీగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతయ్య,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, బిజెపి మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల



అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, మరియు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు అభివృద్ధిలో ప్రజల మన్ననలు పొందాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల సర్పంచులకు5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భూపాలపల్లి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రామ సమస్యలు సర్పంచ్ లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనీ ప్రజలు ఇచ్చిన అవకాశంతో పెత్తనం చేయొద్దని, అధికారాన్ని అభివృద్ధి సంక్షేమానికి వినియోగించాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచులు యొక్క బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**రెండు దరఖాస్తుల స్వీకరణ**

**పలిమెల జనవరి 19 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ ప్రజావాణి కార్యక్రమం ను నిర్వహించారు. మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ను తహసిల్దార్ అనిల్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలుపుతూ రెండు దరఖాస్తుల వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆరచవతీతీచ, పంకెన మరియు పలిమెల క్లస్టర్ లకు చెందిన గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా ముగిసిన జిల్లా స్థాయి చెస్ పోటీలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 19:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక భరత్ ఫంక్షన్ హాల్ లో చెస్ పోటీలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు ఈ టోర్నమెంట్ లో 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 6 రౌండ్ లలో పోటీలు నిర్వహించారు, మొదటి బహుమతి విశ్వజిత్ సాయి(10000)రూపాయలు, రెండో బహుమతి అభిషేక్(5000)రూపాయలు, మూడో బహుమతి (3000)మధు శ్రీ గెలుచుకున్నారు, బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి, అథ్లెటిక్ మరియు చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య లు మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఏర్పడిన తరువాత మొదటి సారి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు, అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చెస్ ఆడటం వలన ఆలోచన, ఏకగ్రత,ఆత్మవిశ్వసం సహనం పెరుగుతుందని అన్నారు, ఆటలో గెలుపు ఓటములు సహజమని అన్నారు, టోర్నమెంట్ గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు నగదు పాటు మెమెంటోలను ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు కొటాం రవి పటేల్, ఉపాధ్యక్షులు గంట దేవదాస్, ముద్దం బాపు,ప్రధాన కార్యదర్శి బిరెల్లి మహేష్,కోశాధికారి ఎస్ కే అసిఫ్, ముఖ్యసలహాదారుడు కుంభం రమేష్ కార్యదర్శులు కదారి విక్రమ్, ప్రకాష్, ఆత్మకూరి కుమార్, మరపాక రాజేంద్రప్రసాద్, ఈ సీ మెంబెర్స్ ఓదెలు, పాషా, మురళి,రాంనారాయణ,శ్రీరాములు, కిరణ్,సీ ఎహ్ మల్లేష్, ఆదర్శ విద్య సంస్థల చైర్ జనగామ కరుణాకర్ రావు,మహేష్ రెడ్డి, డాక్టర్ ప్రధాన్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు,రాష్ట్ర ప్రధాన కోచ్ సంపత్ మరియు క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# గణపురం మద్యం షాపుల సిండికేట్ పై ప్రజావాణిలో గ్రామస్థుల ఫిర్యాదు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19:** గణపురం మండల కేంద్రంలో రెండు మద్యం షాపులు ఒకే చోట సిండికేట్ గా ఏర్పడి నిర్వహిస్తున్న విషయమై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గణపురం యువకులు సంతకాల సేకరణ చేసి లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదారులు మాట్లాడుతూ – గణపురం మండల కేంద్రంలో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బ్రాండి షాపులను టెండర్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందని అదేమాదిరిగా ఈ సంవత్సరం కూడా 2 బ్రాండ్ షాపులకు టెండర్లు ఇవ్వగా రెండు షాపుల యాజమానులు కలిసి కుమ్మక్కై సిండికేట్ చేసుకోవడం జరిగిందని ఒకే షాపులో మద్యం అమ్మకాలు జరుపుతూ బయట బెల్టుషాపులకు మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తున్నారు. రెండు బ్రాండి షాపుల్లో 4ఫ్రిజ్లను ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపవలసి ఉండగా కేవలం ఒకే షాపులో 2 ఫ్రిజ్లను మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల బీర్లు కొనుగోలుదారులకు కూలింగ్ బీర్లను అందించడంలో ప్రతి రోజు కూడా విఫలం అవుతున్నారు. అదేవిధంగా ఒకే బ్రాండి షాపు కావడంతో గణపురం (ములుగు) ప్రధాన రహదారిపై వందల కొద్ది బైక్స్ ఇతర వాహనాలు ఇష్టానుసారంగా నిలిపేయడంతో ప్రయాణికులు, ఇతర వాహనదారులు గ్రామస్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదే విధంగా గ్రామంలోని అనేక మంది వయస్సు పైబడినవారు మద్యం కొనుగోలు చేయాలంటే సుమారు 2 నుంచి 3కిలోమీటర్లు నడవవలసి వస్తుంది. కావున జిల్లా ఎక్సైజ్ అధికారి స్పందించి వెంటనే మండల కేంద్రంలోని రెండు వేరువేరు షాపులను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు లేనిపక్షంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు సంతకాలు చేసిన ఫిర్యాదు పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కు అందజేశారు.

# రేషన్ కార్డు ప్రామాణికంగా ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 19:** పురపాలక సంఘాల్లో మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామ కృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య, సిడిఎంఏ టికే శ్రీదేవి పాల్గొన్నారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్?లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇందిరమ్మ చీరెలు పంపిణీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డీఆర్?డీఓ, మెప్మా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి ఆర్?డీఓ హరికృష్ణను ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారంస్వయం సహాయక సంఘాలలలో సభ్యులు కాని మహిళలకు చీరల పంపిణీకి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డుల వారీగా సిబ్బందికి విధులు కేటాయించాలని, రానున్న మూడు రోజుల్లో పంపిణీని పూర్తిచేయాలని ఆదేశించారు. 1 నుంచి 10వ వార్డుల వరకు పర్యవేక్షణకు ఏపీఎంలను నియమించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్?డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నగరంపల్లి లో ముగిసిన బాల్ బ్యాట్మెంటన్ క్రీడలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19:** నగరంపల్లి గ్రామంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ క్రీడలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఫస్ట్, సెకండ్ ఎమర్జింగ్ ప్లేయర్స్ కు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రధానం చేశారు విజేతలుభాషబోయిన నాగరాజు కొడారి రాజేష్ ట్రోఫీలు 5016 నగదు బహుమతి స్పాన్సర్ పాశం నరేష్ రన్నర్స్ తోట్ల ప్రవీణ్ భాషబోయిన సంతోష్ ట్రోఫీలు 3016 నగదు బహుమతి స్పాన్సర్ భాషబోయిన అశోక్ ఎమర్జింగ్ ప్లేయర్స్ వంగా వరుణ్తేజ్ సన్నీఅంజి ప్రవీణ్ చారి రమేష్ నాయక్ ఎమర్జింగ్ ప్లేయర్స్కు సంబంధించిన బహుమతులు పాశం నరేష్ భాషబోయిన అశోక్ సంయుక్త స్పాన్సర్తో అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ్ ఉపసర్పంచ్ దంసాని శ్రీకాంత్ నడిగోటి రాములు భాషబోయిన మల్లికార్జున్ ఇడబోయిన దేవేందర్ భూక్య హరిలాల్ ఇతర గ్రామ పెద్దలు, యువత, క్రీడా భిమానులు పాల్గొన్నారు.

# రామప్పను దర్శించుకున్న సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత

**వెంకటాపూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ కలిగిన రామప్ప దేవాలయాన్ని సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత దక్షిణమూర్తి కుటుంబసభ్యులతో సహా సోమవారం దర్శించుకున్నారు.ఆది,సోమ వారాల్లో మేడారంలో సీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయం పూజారి కోమల్ల హరీష్ శర్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.స్వామివారి శేష వస్త్రాలతో దక్షిణామూర్తిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహశీల్దార్ గిరిబాబు,జిపిఓ సూరయ్య,రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు భేతి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ం



# శిక్షణ శిబిరంలో పాల్గొన్న గణపురం మండల సర్పంచ్ లు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో గణపురం మండల సర్పంచులు పాల్గొన్నారు. గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, పరశురాంపల్లి ఉడత సాంబయ్య యాదవ్, ధర్మరావుపేట పూజారి రాజేందర్ గౌడ్, బసవరాజు పల్లి చింతకుంట్ల సునీత శ్రీనివాస్, చెల్పూర్ కావటి రజిత రవీందర్, విడిదినేని శ్రీలత అశోక్ మద్దెల విజయ అశోక్, తోట రాకేష్, ఎలుక పెల్లి రమేష్, కొడారి హైమావతి ధనుంజయ, ఇంజపెల్లి శ్రీనివాస్, భూక్య సమ్మయ్య, నాగరాజు, మేకల సంపత్, ఉడిగె అరుణ్ కుమార్, అంబాల లక్ష్మి సాంబయ్య, వీరమల్ల సంపత్ రెడ్డి లు శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.



# రమానంద్ వాక్యాలపై సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత దేవోజ్ తిరుమల సదానందం

**నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణం,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండం రామానంద్ వాక్యాలు పూర్తి సమాజాన్ని భయభ్రాంతులకు గురయ్యే విధంగా ఉన్నాయి.ఎవరు ఎవరినీ తరిమికొడతారో ప్రజలు నిర్ణయిస్తారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణ అభివృద్ధి. తప్పుడు జీవోలు అంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దైవసాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా. అని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండం రామానంద్ మాట్లాడిన వాక్యాలు పూర్తి సమాజం భయభ్రాంతులకు గురి అయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నే మీరు ఈ విధంగా కించపరిచే లాగా మాట్లాడితే..మరి రేపటి రోజున సామాన్యులు పరిస్థితి ఏంటో ప్రజలు ఆలోచన చేయడం జరుగుతుందని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల జీవో చిత్తు కాగితంతో సమానం అన్నారు కదా..నా సహచర మాజీ కౌన్సిలర్ నీ సతీమణి పెండం లక్ష్మీనీ అడుగు. మీ పక్కనే ఉన్న పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య,ఓర్సు అంజలి,ఏలుకంటి విజయ్,ముల్లాల వినోద వారిని అడుగు..ఆనాడు మున్సిపల్ తీర్మానం చేసి..చిత్తు కాగితాల మీదనే సంతకాలు పెట్టారని.ఆనాడే మున్సిపల్ లో తీర్మానమై టెండర్ అయి ఉన్న పనులను రద్దుచేసి...గత రెండు సంవత్సరాలుగా కాలయాపన



చేస్తూ..మున్సిపల్ ఎన్నికలు రాగానే ఆ నిధులతోనే మీ కాంట్రాక్ట్ పేరు మీద టెండర్ వేసుకొని అక్కడక్కడ పనులు చేస్తున్నారు. ఆ చిత్తు కాగితానికి సంబంధించిన నిధులతోనే ఈరోజు సిసి రోడ్లు,డ్రైనేజీలు పోస్తున్నారని విషయాన్ని గుర్తు చేశారు. అవి నిజంగా చిత్తు కాగితాలే అని నిరూపించగలుగుతారా అని అన్నారు..మా పార్టీ మాజీ కౌన్సిలర్స్, నాయకులు వస్తాం...మీ పార్టీ మాజీ కౌన్సిలర్స్,నాయకులు రాండి..వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో లేదా మీ ఇంటి వెనకాలే ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రమాణం చేయడానికి మేము సిద్ధము మీరు సిద్ధమేనా అని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బిఆర్ఎస్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలలో కనీస సౌకర్యాలు కల్పించండి

**- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి**

**వరంగల్ సిటీ, జనవరి 19(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40వ డివిజన్లోని ఉర్సు కుమ్మరి వాడ హిందూ స్మశాన వాటిక, ఉర్సు చెరువు హిందూ స్మశాన వాటిక, ఉర్సు కురుమ హిందూ స్మశాన వాటిక లలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బల్దియా లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ లోని స్మశాన వాటికలను అభివృద్ధి పరచాలని కోరుతూ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటికలలో ఎవరైనా మరణించినచో వారిని దహన సంస్కారాలు నిర్వహించాలంటే కనీస సౌకర్యం కరువయ్యాయని అన్నారు. ఉర్సు హిందూ స్మశాన వాటిక నిత్యం మురుగు నీటితో నిండి ఉంటుందని, మృత దేహాన్ని కాల్చడానికి కూడా వీలు లేకుండా ఉందని ఉర్సు చెరువు స్మశాన వాటిక విస్తీర్ణం ఎక్కువ లేక మరణించిన వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే కురుమ స్మశాన వాటిక అంతయు పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయని ఇట్టి మూడు స్మశాన వాటికలలో మరణించిన వారికి అంత్యక్రియలు జరపడానికి సరైన ప్లాట్ ఫామ్ లు, స్నానాల



గదులు, కూర్చోవడానికి షెడ్లు, బట్టలు మార్చుకోవడానికి మహిళలకు గదులు లేవని తెలిపారు. ఇట్టి స్మశాన వాటికలు అభివృద్ధి పరుచుటకు గతంలో సీఎంఏ నిధులతో ఒక కోటి 40 లక్షల నిధులు మూడు సంవత్సరాల క్రితం మంజూరు అయ్యాయని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా పనులు చేపట్టక స్మశానవాటికలు అభివృద్ధి చెందలేదని తెలిపారు. కావున వెంటనే స్మశానవాటికల అభివృద్ధికి చొరవ తీసుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. అనంతరం కమిషనర్ స్పందించి కాంట్రాక్టర్ వెంటనే పనులు చేపట్టకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని కార్పొరేటర్ పేర్కొన్నారు.

# రైతులకు వానాకాలం పంట సన్నవడ్లకు బోనస్, యాసంగి బంధు ఇవ్వాలి

**మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19 :** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లో భాగంగా రైతులు పండించిన పంటకు బోనస్ ఇవ్వాలని, అలాగే యాసంగి వరి నాట్లు వేస్తున్న తరుణంలో రైతు బంధు నిధులు విడుదల చేయాలని గణపురం సొసైటీ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రైతులపై నిర్లక్ష్యం చేస్తుందని, ఎన్నికల ముందు అన్ని పంటలకు గిట్టుబాటు ధర, వరి ధాన్యానికి బోనస్ అని చెప్పి గెలిచిన



తర్వాత సన్నాలకే అని అదికూడా వానాకాలం పంటకు మాత్రమే అని అంటున్నారని అవికూడా ధాన్యం అమ్ముకొని నెలలు గడిచిన ఇప్పటికి రాలేదని, అలాగే రైతుబంధు 10 వేలను రూ. 15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని నాట్లు వేస్తున్న క్రమంలో పెట్టుబడి సాయంగా వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలని పూర్ణచంద్రారెడ్డి అన్నారు.

# ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం




**వరంగల్ సిటీ, జనవరి 19(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన సోమవారం హై రిస్క్ ప్రెగ్నెన్సీపై ఆరోగ్య కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆర్మాన్ టీం ద్వారా శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ హై రిస్క్ ప్రెగ్నెన్సీకి సంబంధించిన లక్షణాలు అధిక రక్తపోటు, మధుమేహం, గర్భాశయ సమస్యలు, బహుళ శిశువుల జననము, గతంలో ప్రెగ్నెన్సీ సమయంలో జరిగిన సమస్యలు, గర్భాశయ స్రావము, తీవ్రమైన తలనొప్పి, ప్రీ ఎక్లాంసియా, తీవ్రమైన కడుపు నొప్పి, గర్భంలో శిశువు కదలికలు తగ్గడం మొదలగు అంశాలు ఉంటాయని తెలిపారు. అలాంటి వారిని త్వరగా గుర్తించి వారి జీవనశైలిలో మార్పు తీసుకురావాలని, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ పద్ధతులను తెలియజేయాలని, వైద్య నిపుణుల సహాయంతో లేదా నియోనాటలజిస్టుల వంటి నిపుణుల నుండి సేవలు పొందాలని, సరియైన మందులు తీసుకోవాలని, పిండ సంరక్షణ పద్ధతులు పాటించాలని తెలియజేశారు. సాధారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని, అందులో ప్రధానంగా గర్భవతుల్లో అధిక మోతాదులో రక్తహీనత ఉండటం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. వాటిని నివారించడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సరియైన శిక్షణ ఇచ్చి గర్భవతులకు అందించవలసిన సేవలపై, తెలుసుకోవలసిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగినదని తెలిపారు. అనంతరం ఆర్మాన్ టీం కన్సల్టెంట్ డాక్టర్ సంతోషిని పై అంశాలపై శిక్షణ పిపిటి ప్రజెంటేషన్ చేశారు. డాక్టర్ ప్రసన్నలక్ష్మి, మాతా శిశు సంరక్షణ అధికారిని మాట్లాడుతూ మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా గర్భవతి అయిన వెంటనే వారికి సరైన సలహాలు, పరీక్షలు, చికిత్సలు అందించి వారిని సాధారణ ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్, పబ్లిక్ హెల్త్ నర్స్ మనోజ్, నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన

**జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉపాధ్యాయ బృందం**

**వర్ధన్నపేట జనవరి 19, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం,జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం పాఠశాల 8వ తరగతి విద్యార్థి బొల్లం రామ్ చరణ్ తండ్రి బొల్లం సుధాకర్ దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించింది. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, ఉపాధ్యాయులు వేణు కుమార్, నాగరాజు, భూక్య హరిలాల్ హాజరై కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం కల్పించారు. అనంతరం బొల్లం సుధాకర్ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూరాలని ఉపాధ్యాయ బృందం శ్రద్ధాంజలి ఘటించింది.



# ప్రజల వినతులు వేగంగా పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 19(ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్? లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామ్?రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీడబ్ల్యూఓ రాజమణి, డీఎం అండ్ హెచ్?వో డాక్టర్ సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో జిల్లా కలెక్టర్?కు అందజేశారు. మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18, ఇతర శాఖలకు సంబంధించినవి 27 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తు దారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వినతులను పరిశీలించి,




అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి దరఖాస్తులు ప్రజా వాణి పోర్టల్?లో అప్లోడ్ అవుతున్నాయని, పరిష్కరించిన దరఖాస్తులను కూడా తప్పనిసరిగా పోర్టల్?లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేనిచో సమస్య పరిష్కార మైనప్పటికీ పోర్టల్? లో పెండింగ్? లో ఉన్నట్లు చూప బడతాయని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీపీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి,):** నర్సంపేటకు చెందిన వడ్లకొండ సాంబయ్య కి లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ గౌడ్ చేతుల మీదుగా అందించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్, మాజీ వార్డు సభ్యులు కొయ్యడి సంపత్ గౌడ్, గండి గిరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రదేశాల్లో మహిళల భద్రతకు పోష్ యాక్ట్-2013 ను కచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 19(ప్రజా జ్యోతి):** వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో పోష్ యాక్ట్--2013 (కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) పై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోష్ యాక్ట్--2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పని చేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షితమైన, గౌరవ ప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారి పై ఉందని పేర్కొన్నారు. పోష్ యాక్ట్--2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పని సరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడి గా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి




పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్?పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ డీఎంహెచ్చవతీఛ డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచవతీఛ డాశ్రీదేవి, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బోలేపెల్లి సీతమ్మ అంత్య క్రియలలో పాల్గొన్న రవీందర్ రెడ్డి

**రాయపర్తి జనవరి 19 ప్రజా జ్యోతిః** రాయపర్తి మండలం,ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోలేపల్లి సీతమ్మ ,ఆనారోగ్యంతో మరణించగా సోమవారంవారిపార్థివదేహానికినివాళులర్పించి,అంతిమయాత్రలో పాల్గొన్నరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి .తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, గ్రామ సర్పంచ్ లాలీమ్మ-హరిసింగ్, మండల ముఖ్య నాయకులు:- రెంటాల గోవర్ధన్ రెడ్డి,మందాటి సుదర్శన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు భూఢిద రవి,పాల శ్రీను,లెక్కల సతీష్ రెడ్డి,డీజే శ్రీను,గుగులోత్ యాకుబ్,బండపెల్లి వెంకన్న, గుంట శ్రీను,రావుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# నగరంపల్లి తండాలో బోరు మోటార్ బిగింపు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19:** నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకుగాను సోమవారం స్థానిక సర్పంచ్ గుడారి హైమావతి ధనుంజ ఆధ్వర్యంలో బోరు మోటర్ ను బిగించారు. కాలనీలో తాగునీటి సమస్య లేకుండా మోటార్ బిగించడం జరిగిందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడబోయిన సంతోష్, ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్ భూక్య తావూరు నాయక్ తొట్ల రాజగోల్ల శ్రీపెల్లి రమణాచారి జాలిగాపు రవి దేవేందర్ శ్రీ పెల్లి ప్రవీణ్ చారి సీతారాం నాయక్ రాంజీ నాయక్ రాజు నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎండి మహబూబ్ పాషా దబెట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఇలాకాలో ఆగని మద్యం సిండికేట్ దందా

**- అదుపు చేయని అధికారులు గ్రామాలలో తప్పని లొల్లి**

**- ప్రభుత్వానికి అపకీర్తి తెస్తున్న బెల్ట్ దందా.- జనాల్లో పెరుగుతున్న అసంతృప్తి**



**వెంకటాపూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వ్యాప్తంగా మద్యం సిండికేట్ దందా జోరుగా నడుస్తోంది.పల్లెల్లో గల్లీకో బెల్ట్ షాప్ కనిపిస్తోంది. దీంతో రాత్రి పగలు తేడాలేకుండా ఏ సమయంలో నైనా మద్యం ఏరులై పారుతోంది.మద్యం వ్యాపారులునేరుగా వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ లక్షల రూపాయలు జేబులో వేసుకుంటూ పల్లెల్లో ప్రశాంతత లేకుండా చేస్తున్నారు.బెల్ట్ షాపులు నిర్వహించుకునేలా సహకరిస్తున్న అధికారులు మందుబాబుల కుటుంబాలను వీధిలో పడే విధంగా చేస్తున్నారని,విచ్చల విడిగా విక్రయాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.**లక్ష్మీదేవిపేటలో వైన్స్ ఏది:** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉండాల్సిన వైన్స్ షాపును రాజకీయనాయకులు,మద్యం సిండికేట్ వ్యాపారుల లాభం కోసం అధికారుల అండ దండలతో వెంకటాపూర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మద్యం మహమ్మారి యువతను బలి తీసుకుంటుందని అనేక మార్లు అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తూ బెల్ట్ షాపులను అధికారులు ప్రోత్సహిస్తున్నారు.గుట్టు చప్పుడు కాకుండా ముడుపులు అందుకోవడం వల్లే మద్యం సిండికేట్ దందాపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.**మంత్రి సీతక్క ఇలాకాలో చీకటి వ్యాపారాలు.:**ములుగు ఎమ్మెల్యే,మంత్రి సీతక్క ఇలాకాలో జరుగుతున్న అక్రమ మద్యం సిండికేట్ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అంటే దొంగలకు, దోపిడీదారులకు,అరాచక శక్తులకు,అక్రమ దారులకు అడ్డాగా మారకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మద్యం వల్ల యువకుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిసినా మద్యం మహమ్మారికి అనేకమంది యువకులు బలవుతుంటే అధికారులతీరు మారక పోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారులపై షాపులను యదేచ్ఛగా అమ్మటం అక్కడే తాగి గొడవలు పడటం వచ్చి పోయే వాహనాలపైన తాగిన మత్తులో యువకులు విరుచుకు పడటం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి.రామప్ప దేవాలయానికి ఐదు కిలో మీటర్ల దూరంలో తాళ్లపాడ్ సెంటర్ వద్ద ఉన్న వైన్స్ తీసివేయాలని,అమ్ముతున్న మద్యం షాపులను అలాగే చీకటి వ్యాపారమైన బెల్ట్ షాపులను తొలగించి, వెంకటాపూర్ మండల ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.సంఘటన జరిగినప్పుడు తూతూ మంత్రంగా హడావిడి చేస్తున్నారు.కానీ దాని మూలాలపై సమగ్ర విచారణ జరిపి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు.దీనికి రాజకీయ ఒత్తిళ్లే కారణమా లేదంటే ప్రభుత్వం నేరుగా బెల్ట్ షాపులను విచ్చలవిడిగా అమ్ముకోవచ్చని చెప్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మద్యం సిండికేట్ ముఠాపై కఠినమైన చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణం నెలకొల్పి బెల్ట్ షాపులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మోడల్ స్కూల్ అమీనాబాద్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**చెన్నారావుపేట జనవరి 19 (ప్రజాజ్యోతి):** అమీనాబాద్ మోడల్ స్కూల్ లో 6వ తరగతి మరియు ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల ను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈనెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది చెన్నారావుపేట మండలంలోని ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరు కార్పొరేట్ స్థాయిలో విద్య మోడల్స్ స్కూళ్లలో అందుతుంది ప్రతి ఏడాది మంచి ఫలితాలు వస్తున్నాయి ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరనీ అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిట్ల జ్యోతి తెలియజేశారు..**మోడల్ స్కూల్ అమీనాబాద్ ప్రత్యేకతలు:**విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అధునాతనమైన ల్యాబ్లు (ఫిజిక్స్ ,కెమిస్ట్రీ, బోటనీ ,జువాలజీ) అన్ని రకాల పుస్తకాలతో కూడిన విశాలమైన గ్రంథాలయం విశాలమైన ఆట స్థలం ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత పాఠ్య పుస్తకాల మరియు నోటు పుస్తకాల పంపిణీ విద్యార్థులందరికీ ఉచిత యూనిఫార్మ్ ఉచిత మధ్యాహ్న భోజనం పోటీ పరీక్షలకు ఉచిత విద్య బోధన ఇవ్వబడును ప్రతి సంవత్సరం నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అవుతున్న మా విద్యార్థులు బిసి ఎస్సి ఎస్టి విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు =ా వాటర్ ప్యూరిఫైయర్ సౌకర్యం కలదు డిజిటల్ క్లాసెస్ ద్వారా విద్యా బోధన, ఇంటర్నెట్ సౌకర్యం బ్యూటీ, వెల్నెస్ మరియు హెల్త్ కేర్ ఒకేషనల్ ప్రత్యేక కోర్సులు బాలికలకు ప్రత్యేక కరాటే తరగతులు యోగ మరియు మ్యూజిక్ తరగతులు **ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం :**జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో ట్రిజు:7/వ్రఎ.వశ్రీఖఅఘ్రుఞఖు.వ్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి హాల్ టికెట్లు ఏప్రిల్ 9వ తేదీ లోపు డౌన్లోడ్ చేసుకోవాలి ఏప్రిల్ 19 ప్రవేశ పరీక్ష ఆరవ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 7 నుండి 10 తరగతులకు రెండు నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది మే నెలలో విద్యార్థుల మెరిట్ జాబితా ప్రచురణ ,సర్టిఫికెట్ పరిశీలన ఉంటుంది.

## శ్రీ మేడారం సమ్మక్క- సారాలమ్మ తల్లులను దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేటజనవరి19(ప్రజాజ్యోతి):** నర్సంపేట వన దేవతలు,మహిమగల తల్లులు మేడారం శ్రీ సమ్మక్క –



సారలమ్మ తల్లులని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మేడారం సమ్మక్క–సారలమ్మ అమ్మవార్లని దర్శించుకుని మొక్కులు చెల్లించి గద్దెల వద్ద కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సతీమణి దొంతి శాలిని రెడ్డి, కుమారుడు కూతురు దొంతి అవియుక్త్ రెడ్డి,దొంతి అనన్య రెడ్డి,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు.అదేవిధంగా ఆ తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,ఉండాలని కోరుకున్నారు

# పలిమెల గ్రామపంచాయతీ లో సీఎం కప్ పోటీలు

**విజేత జట్టులకు బహుమతులను అందించిన సర్పంచ్ పుష్పలత తిరుపతి**



**పలిమెల జనవరి 19 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలను సోమవారం రోజున సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి లు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడా పోటీలలో బాగంగా కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలను సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో మండల ఎసచవతీీచ రమేష్ తో కలిసి సంయుక్తంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తో కలిసి పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో బాగంగా కబడ్డీ ప్రథమ స్థానం ఇందూరి శ్రీకాంత్ జట్టు, ద్వితీయ స్థానం కుమార్ నవదీప్ జట్టు గెలుపొందడం జరిగిందని వాలీబాల్ పోటీల్లో మొదటి స్థానం బోడాయి గూడెం, రెండవ స్థానం కామన్ పెల్లి గ్రామాలు కైవసం చేసుకున్నాయని, గెలుపొందిన జట్టులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జడ్పీహెచచవతీతీచస్ చెన్నారావుపేటలో అకాడమిక్ అంశాలపై ప్యానల్ బృందం తనిఖీ



**చెన్నరావుపేట జనవరి 19 ( ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట ఉన్నత పాఠశాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో సబ్జెక్టుల వారిగా క్లాసులను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల అకాడమిక్ ప్రమాణాలను, అభ్యాసన ఫలితాలను, బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు మరియు ఫ్ ఏ పత్రాలను ఫ్ ఏ మరియు ఆన్షన్ వివరాలను, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రిజిస్టర్లను కూడా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం లీడర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మహేష్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉందని విద్యార్థులు కూడా అభ్యసన ఫలితాలను సాధించడం జరుగుతుందని అదేవిధంగా లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ బాగా ఉపయోగిస్తున్నారని, రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించడానికి గాను ప్రత్యేక తరగతులపై దృష్టి సాధించాలని అదేవిధంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ఈ ప్యానల్ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ, పానెల్ సబ్జెక్టు తనఖీ సభ్యులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్

**అనాథలైన చిన్నారులకు అండగా నిలబడ్డ పోలీస్ అధికారి**

**సొంత ఖర్చులతో ఇల్లు నిర్మిస్తానని భూమి పూజ**

నెక్కొండ, జనవరి 19(ప్రజాజ్యోతి): తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులకు నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి ఏలియా, మమత దంపతులు ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వీరి మరణంతో కుమార్తెలు జెస్సీ, వర్షిత అనాథలుగా మారారు. ఆ సమయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించిన విషయం విధితమే. తల్లిదండ్రులు లేక, ఉండటానికి ఇల్లు కూడా లేక వృద్ధులైన నానమ్మ, తాత వద్ద ఉంటున్న చిన్నారుల దీన స్థితిపై పత్రికల్లో వచ్చిన వార్తలకు ఎస్సై మహేందర్ స్పందించారు. పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెంది, వారికి ఆసరాగా నిలవాలని నిర్ణయించుకున్నారు. చిన్నారులకు శాశ్వత నివాసం కల్పించాలనే సంకల్పంతో తన సొంత డబ్బులతో రెండు గదుల ఇంటిని నిర్మించి ఇస్తానని మహేందర్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎస్సీ కాలనీలో ఇంటి నిర్మాణానికి




ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు చిన్నారుల కుటుంబ సభ్యులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన పోలీస్ అధికారిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి,ఎంపీ బలరాం నాయక్

నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి ) : నర్సంపేట మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం, సందర్భంగా పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వడ్డీ లేని రుణాలు రూ.1 కోటి 61 లక్షల విలువైన చెక్కును మహిళా సంఘాలకు అందించారు.అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకి చీరలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేడు 1 కోటి 61 లక్షల విలువైన వడ్డీని మహిళల ఖాతాల్లో నేటి నుండి జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ మహిళా ప్రభుత్వ ఆర్థిక సహకారం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు.ప్రతీ మహిళా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ రుణాల సహాయంతో ప్రతీ నెల ఎంతో కొంత సంపాదించుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నర్సంపేట పట్టణ మహిళా సంఘాల సభ్యులకు 15



కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,మెప్మా పీడీ రేణుక,మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్,మునిసిపల్ కమిషనర్ భాస్కర్,తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విబిజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీపై కాంగ్రెస్ ప్రచారం నమ్మొద్దు

**- డాక్టర్ జాడి రామరాజు నేత**



కన్నాయిగూడెం/ములుగు (ప్రజాజ్యోతి): విబిజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీపై కాంగ్రెస్ ప్రచారం నమ్మొద్దని బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు విబిజీ రామ్ జీ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలోబిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు విబిజీ రామ్ జీ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జాడి రామ రాజు నేత ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యశాలకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు.మహాత్మ గాంధీ ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని కల్పించేది,కానీ వికసిత్ భరత్ ఉపాధి,జీవిక హామీ మిషన్(గ్రామీణ)ద్వారా బిజెపి ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తుందని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సింది పోయి ప్రజలను రెచ్చగొట్టి లబ్దిపొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తాగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యశాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్,భర్తపురం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, జాడి వెంకట్,నగరపు రమేష్, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప, రాష్ట్ర నాయకుడు రాజు నాయక్,ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగ రాజు,ఏటూరునాగారం మండల అధ్యక్షుడు వినుకోల్ల చక్రవర్తి,కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క,గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మార్క సతీష్, రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రగతి పథంలో కి తీసుకెళ్తా.

**సర్పంచ్ బేతి సాంబయ్య**



వర్ధన్నపేట, జనవరి 19, ప్రజా జ్యోతి : ఇల్లంద గ్రామాన్ని ప్రగతి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న గ్రామ సర్పంచ్ మరో అడుగు ముందుకు వేసారు. ఇందులో భాగంగా ఈ రోజు పారిశుధ్య నిర్వహణలో మార్పు రావడం లేదనీ స్వయంగా పాలకమండలి ,వివిధ శాఖల సిబ్బంది,యువజన సంఘాలు,వివిధ పార్టీ ల నాయకులతో కలిసి స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో శుభ్రత, గోడలపై పెయింటింగ్, పాలిథిన్ నిషేధం, సేంద్రియ ఎరువుల తయారీ, స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం తో పని చేయాలని సర్పంచ్ బేతి సాంబయ్య తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి తో పాటు వార్డు సభ్యులు,మహిళ సంఘం ప్రతినిధులు,ఆరోగ్య కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ చవతీతీచస్ పార్టీ అధ్యక్షుడు, శ్రేణులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తా

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



రాయపర్తి జనవరి 19 ప్రజా జ్యోతి:రాయపర్తి మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ(డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) లో మౌలిక వసతుల కల్పన కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ని సోమవారం పాలకుర్తి క్యాంప్ ఆఫీసులో జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీలో సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.విద్యుత్ సరఫరా మంజూరు ,సిసి రోడ్లు డ సైడ్ కాలువల నిర్మాణం ,త్రాగునీటి (మిషన్ భగీరథ) సరఫరా కోసం పైపులైన్ల ఏర్పాటుచేయించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమామిడాల యశస్విని రెడ్డి కి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి , జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట లో బిజెపి శ్రేణులు సంబరాలు

వర్ధన్నపేట జనవరి 19, ప్రజా జ్యోతి :భారతీయ జనతా పార్టీ జాతీయ నూతన అధ్యక్షులుగా నియామకమైన శ్రీ నితిన్ నబీన్ కి వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిజెపి మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, పెద్దూరి రాజ్?కుమార్, తేజ నాయక్, మల్లెపాక అనిల్, గిరి బాబు దేవేందర్, కొండేటి బాబు, రమేష్, పృథ్విరాజ్, జాటోత్ సుమన్, శ్రీరాముల రాజు, ఏం. సుమన్, సునావత్ సుమన్, లెనిన్ కుమార్, వినోద్ భూక్య, రవి, అంగోటి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరలో తప్పిపోతారనే భయం ఇక లేదు

- మేడారం మహాజాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్
- టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ- 13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు
- జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్
- క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్‌లతో తప్పిపోకుండా చర్యలు
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాల ప్రయత్నం చేస్తుంది.మంత్రి సీతక్క మేడారం మహాజాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని పనిచేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు.దీంతో మేడారం జాతర సకలాంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది.– **మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్:** జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ)ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు.ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి,జాతర లోని కమాండ్ కంట్రోల్ సెంటర్?ను ప్రారంభించారు.– **టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ:** మేడారం 2.0లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు టీజీ–క్వెస్ట్? అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీప్రాంతం,జంపన్నవాగు, రద్దీ రోడ్లపై ఈడ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి.– **13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు:** అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్–టిల్ట్–జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి.తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి.దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది.బి– **జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్:** దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకువస్తున్నారు. వొడా ఫోన్ – ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది.– **క్యూఆర్ కోడ్‌గలజియోట్యాగ్‌లతోతప్పిపోకుండా చర్యలు:** పస్రా,తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు,పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్?లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పి పోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరి మలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారం లో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.– **శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు:** తెలుగు,ఇంగ్లీష్?తో పాటు హిందీ,తమిళ భాషల్లోనూ వివరాలనమోదుకు అవకాశం కల్పించారు.జాతరలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేకం గా 12 క్రైమ్ బృందాలు పని చేస్తున్నాయి.పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు,పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్ – టైమ్ అలర్ట్ సిస్టమ్?ను కూడా సిద్ధం చేశారు.

# సెల్ టవర్ రేడియేషన్ వల్ల చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పొంచి ఉన్న ప్రమాదం

**పాఠశాల సమీపంలో సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి**

**చెన్నారావుపేట జనవరి 19 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పాఠశాల మరియు అంగన్?వాడీ కేంద్రం సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్?టెల్ 5+ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని గ్రామ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్?కు వినతిపత్రం అందజేశారు.ప్రాథమిక పాఠశాల మరియు అంగన్?వాడీ సెంటర్ పక్కనే టవర్ నిర్మిస్తుండటం వల్ల దాని నుంచి వచ్చే రేడియేషన్ ప్రభావం చిన్నారులపై, గర్భిణీ స్త్రీలపై పడే అవకాశం ఉందనిగ్రామస్థులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల



తేది. 19-01-2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, వరంగల్ జిల్లా గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా!

అర్యా!

విషయం:– ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపుట గురించి

..........

పై విషయ సారాంశం తమరితో చేయు మనవి ఏమనగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామములో ప్రాథమిక పాఠశాల ప్రక్కన ఎయిర్టెల్ 5జి టవర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ టవర్ ద్వారా వచ్చే రేడియేషన్ వలన ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు ప్రక్కనే ఉన్న అగన్‌వాడి సెంటర్లో ఉండే చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఈ టవర వల్ల రేడియేషన్ ప్రభవాం పడుతుంది.

కావున దయచేసి ఇట్టి ఎయిర్టెల్ 5జి టవర్‌ను అక్కడ నిర్మింకూడదని మిమ్మల్ని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ఇట్లు

కలెక్టర్ గారి కార్యాలయము 19 JAN 2026 వరంగల్ జిల్లా

కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి

గ్రామ యువజన సంఘాలు

Madhukar. Cell:- 7382186360

B. Narender. 9640650999

K. Sathish 9490391810

B. Raju

భవిష్యత్తును, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు గ్రామ యువజన సంఘాల సభ్యులు మధుకర్, నరేందర్, సతీష్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- శాసనసభ్యుడు డా. సంజయ్ కుమార్**

**జగిత్యాలటౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు డా. సంజయ్ కుమార్ 134 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మార్వో, పట్టణ నాయకులు, యూత్ నేతలు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




**వరంగల్ సిటీ, జనవరి 19(ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా మట్వాడ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గోపాల స్వామి ఆలయం వద్ద "అరైవ్ అలైవ్" నినాదంతో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్వాడ ఎస్?.ఐ బి శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు మరియు రోడ్డు వినియోగదారులకు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అలాగే పాదచారుల భద్రత గురించి అవగాహన కల్పించారు. గోపాల స్వామి ఆలయం పరిసర ప్రాంతం మట్వాడ పి.ఎస్. పరిధిలో బ్లాక్ స్పాట్?గా గుర్తించబడినందున, ప్రమాదాల నివారణ దృష్ట్యా ఈ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పోలీసులు నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ కే సుజాత, మట్వాడ ఎస్?.ఐ టి యాదగిరి, విమెన్ ఏ ఎస్ ఐ కమల, కానిస్టేబుళ్లు దేవేందర్, యాస్మిన్ మరియు 24వ డివిజన్ కార్పొరేటర్ తేజస్వి శిరీష మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన..

(మొదటిపేజీ తరువాయి)



ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువుదీరిన సమ్మక్క – సారలమ్మ ప్రాంగణాన్ని సోమ వారం ప్రారంభించారు. తొలుత అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పైలాన్?ను ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆవిష్కరించారు అనంతరం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 68కేజీలు వారి మనవడు తో సహా తలలకు బంగారం సమర్పించారు. రాతిశిలలతో అభివృద్ధి ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం దిద్దుకుంది చారిత్రక కట్టడాల తరహాలో అద్భుత కట్టడం ఆవిష్కృతమైంది. సమ్మక్క– సారలమ్మ మహాజాతర నిర్మాణ పనులు చరిత్రలోనే ఓ మైలు రాయిగా నిలిచిపోయేలా సర్కార్ చేపట్టింది రాతిశిలలతో అభివృద్ధి పనులకు ప్రాణం పోయగా, 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసేలా 7 వేల చిత్రాలను హృద్యంగా చిత్రీకరించారు. సెప్టెంబర్ 23న ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా మూడు నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేశారు. సమ్మక్క – సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ పనులు, ఆదివాసీల మూలాలు, జాతర చరిత్రను కళ్లకు కట్టినట్టుగా నిర్మాణాలు చేపట్టారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ చరిత్రను కళ్లకు కట్టే విధంగా వందల ఏళ్లు చెక్కు చెదరకుండా పనులు పూర్తి చేశారు. గోడలపై కోయ వంశీయుల చరిత్ర గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకార నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం, వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలు చెక్కారు ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు అబ్బురపరుస్తున్నాయి దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల చిత్రాలను ఏర్పాటు చేశారు